






సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com

మెదక్
సంగారెడ్డి
సిద్దిపేట

సోమవారం 29 సెప్టెంబర్ 2025


## స్థానిక సంస్థల్లో మహిళలకే

# అగ్రస్థానం ?


**సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న అనధికారిక రిజర్వేషన్ జాబితాలు**

**ఎంపీపీ, జడ్పిటిసి, ప్రధాన గ్రామాల సర్పంచి స్థానాలన్నీ**

**మహిళామణులకే కేటాయింపా?**

**పురుషుల్లో ఆందోళన మహిళల్లో హర్షం**






**కొండాపూర్ మేజర్ న్యూస్**

త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల రిజర్వేషన్లపై సోషల్ మీడియాలో చర్చలు ఊపందుకున్నాయి. అధికారికంగా ప్రకటన వెలువడకముందే కొండాపూర్ మండలానికి సంబంధించిన ఎంపీపీ, జడ్పిటిసి, కీలక గ్రామాల సర్పంచి స్థానాలన్నీ మహిళలకు రిజర్వేషన్ అయ్యాయని అనధికారిక జాబితాలు వైరల్ అవుతున్నాయి. జాబితాల ప్రకారం మేజర్ గ్రామాలైన సర్పంచి స్థానాలు మహిళలకు రిజర్వ్ అయినట్లు ప్రచారం జరుగుతోంది. దీంతో మహిళా అభ్యర్థులలో ఉత్సాహం పెరిగిపోగా, రాజకీయ రంగంలో

మిగతా 2 లో..



## స్థానిక సంస్థల రిజర్వేషన్లు

5 లో..

## కంది తహశీల్దార్ కార్యాలయంలో

# దస్త్రాలు మాయం..?

## ఇంటి దొంగలా..? బయటి దొంగలా..?



**కంది మేజర్ న్యూస్.**

కంది తహశీల్దార్ కార్యాలయంలో అధికారిక రికార్డులు కనిపించకపోవడం అనేక అనుమానాలకు తావిస్తోంది. ముఖ్యంగా సర్వే నం.616 ప్రభుత్వ భూమికి సంబంధించిన దస్తావేజులు, లబ్ధిదారుల జాబితా, కొన్ని నివేశిత పట్టా పత్రాలు మాయమవ్వడం ఆశ్చర్యానికి గురిచేస్తోంది.గతంలో ఆర్టిఐ ద్వారా జారీచేసిన అదే దస్తావేజులు, 2025లో మాత్రం కనిపించకపోవడం గుట్టు మిగిలింది. దీంతో ఇది ఇంటిదొంగల పని అని కొంతమంది ఉద్యోగులు అనుకుంటే, బయటిదొంగల పని అని ఇంకొందరు వాదిస్తున్నారు.

మిగతా 2 లో..

## సబ్బండ వర్ణాల ఐక్యత

# సద్దుల బతుకమ్మ

## ప్రసిద్ధ చిత్రకారులు రుస్తుం




**సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్**

తెలంగాణ అస్తిత్వం ప్రపంచంలోనే ప్రత్యేకతను సంతరించుకున్న ప్రకృతి పరువం 'బతుకమ్మ పండుగ ఫ్లవర్ ఫెస్టివల్' ప్రారంభాన్ని పురస్కరించుకుని జిల్లా కేంద్రంలోని రుస్తుం ఆర్ట్ గ్యాలరీలో "కలసిమెలసి అంతర్జాతీయ బతుకమ్మ" చిత్రాన్ని ప్రముఖ చిత్రకారులు రుస్తుం

మిగతా 2 లో..

## జడ్పిటిసి కైవసం చేసుకునేది

# ఎవరు?



2 లో..

## శ్రీ మల్లికార్జున స్వామిని దర్శించుకున్న

# పాట్నా హైకోర్టు జస్టిస్



2 లో..

# జడ్పీటిసి కైవసం చేసుకునేది ఎవరు?

**కొల్చారం మేజర్ న్యూస్.**

. మెదక్ జిల్లా కొల్చారం మండలం లో ఉత్కంఠ నెలకొంటుంది ఎట్టకేలకు స్థానిక సంస్థ జడ్పీటిసి ఎంపీటీసీ సర్పంచ్ ఎన్నికల ఖరారు కావడంతో ఆశావహులు తమ ఆలోచనలకు పదును పెడుతున్నారు చాలా రోజుల నుంచి ఈరోజు రేపు అనుకుంటూ మొండి వైఖరి వయసున్న కాంగ్రెస్ గవర్నమెంట్ ఎట్టకేలకు లైన్ క్లియర్ చేసినట్టు తెలుస్తుంది కొల్చారం మండల గ్రామాల్లో యుద్ధానికి సిద్ధమవుతున్న ఆశావహులు జడ్పీటిసి ఎంపీపీ పదవికి కాంగ్రెస్ బీఆర్ఎస్ నాయకులు ఎలక్షన్ బరిలో నిలవడానికి సిద్ధంగా ఉన్నట్టు తెలుస్తుంది బి ఆర్ ఎస్ పార్టీ నుండి వివిధ గ్రామాల సీనియర్ నాయకులు సిద్ధంగా ఉన్నట్టు గుసగుసలు వినిపిస్తున్నాయి బి ఆర్ ఎస్ పార్టీలో చాలా రోజులుగా సేవలందించిన నాయకులు ముత్యం ప్రవీణ్ కుమార్ మరియు యువత విభాగం అధ్యక్షులు సంతోష్ రావు తో పాటు బయ్యన్న గారి రవితేజ రెడ్డి మరియు మాజీ జడ్పీటీసీలు శ్రీనివాస్ రెడ్డి సంతోష్ పోటీల్లో నిలిచేందుకు తమ ఆలోచనలకు పదును పెడుతున్నారు వీరితోపాటు కాంగ్రెస్ పార్టీలో గత కొన్ని సంవత్సరాలుగా సేవలందించి బిఆర్ఎస్ గవర్నమెంట్ లో కాంగ్రెస్ పార్టీ ని కాపాడుకుంటూ వచ్చిన నాగుల గారి మల్లేష్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యేళ్ల గారి శ్రీనివాస్ రెడ్డి వీరి పేర్లు కూడా వినిపిస్తున్నా యి చాలా రోజులకు ఎన్నికల లైన్ క్లియర్ కావడంతో గ్రామగామాలో పోటీకి సిద్ధమవుతున్న వివిధ పార్టీ నాయకులు గ్రామాల్లోనూ సర్పంచుల ఎంపీటీసీల స్థానాల కోసం వివిధ పార్టీల నాయకులు పోటీలో నిలిచేందుకు పెద్ద ఎత్తున సిద్ధమవుతున్నట్టు తెలుస్తుంది.

# కంది తహశీల్దార్ కార్యాలయంలో దస్త్రాలు మాయం..?

(మొదటి పేజీ తరువాయి..)

ఇంటి దొంగలే అయితే..?
శాఖాపరమైన చర్యలు ఎందుకు తీసుకోలేదు?
బయటిదొంగలే అయితే..?
పోలీసులకు ఎందుకు పిర్యాదు చేయలేదు?
అధికారులు మాత్రం నిశ్శబ్దంగా కాలయాపన చేస్తూ నిజాలను దాచిపెట్టారని గ్రామస్థులు తీవ్ర విమర్శలు చేస్తున్నారు. అక్రమార్కులను కాపాడటమే వారి లక్ష్యమని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ వ్యవహారంపై జిల్లా కలెక్టర్ స్వయంగా విచారణ చేపట్టి, ప్రజలకు నిజాలు వెల్లడించాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు

# శ్రీ మల్లిఖార్జున స్వామిని దర్శించుకున్న పాట్నా హైకోర్టు జస్టిస్

**సిద్దిపేట ప్రతినిధి/ కొమురవెల్లి , మేజర్ న్యూస్**

శ్రీ మల్లికార్జున స్వామి వారి దేవాలయానికి దర్శనార్థం వచ్చిన పాట్నా హైకోర్టు జస్టిస్ గున్ను అనుపమ చక్రవర్తి కుటుంబ సభ్యులతో ఆదివారం రోజున స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు చేశారు.ఆలయ అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. స్వామివారి శేష వస్త్రంలో ప్రసాదం వేద ఆశీర్వచనం అందించారు .ఆలయ కార్యనిర్వాహణాధికారి ఘంటసాల వెంకటేశ్వర శ్రీ మల్లికార్జున స్వామివారి చిత్రపటాన్ని అందించారు. ఆలయ ఏఈఓ బుద్ధి శ్రీనివాస్, పర్యవేక్షకులు శ్రీరాములు, సిద్దిపేట జడ్జి సాధన, కొమురవెల్లి ఎస్ఐ రాజు,సిద్దిపేట కోర్టు సూపరెంటెంట్ శ్రీహరి, చేర్యాల కోర్టు సూపరెంటెంట్ సుధాకర్ పాల్గొన్నారు

# శ్లోక ది గ్లోబల్ స్కూల్ లో బతుకమ్మ పండగ సంబరాలు

**పటాన్ చెరు మేజర్ న్యూస్....**

నాగోల్ బ్రాంచ్ లో శ్లోక సమస్తా చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ జైపాల్ రెడ్డి అధ్వర్యంలో సద్దుల బతుకమ్మ సంబరాలు ఘనంగా జరిగాయి, ఈ కార్యక్రమానికి పటాన్ చెరు మండలం ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని శ్లోక ది గ్లోబల్ స్కూల్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ జైపాల్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ఆడపడుచుల పండుగ అంటే బతుకమ్మ పండుగ. బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి ,సంప్రదాయాలకు ప్రతీక. ఈది పువ్వులను పూజించే గొప్ప పండుగ. 9రోజుల పాటూ సాగే ఈ పండుగలో ప్రతిరోజు ఒకోదేవతను పువ్వులతో అలంకరించి పూజిస్తారు. బతుకమ్మ అంటే బతికి వునా అమ్మ అని అర్ధం. అలంటి పండుగను తెలంగాణ రాష్ట్రం లో నిర్వయించుకుంటాము. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధి గా ఇస్కాన్ దేవాలయం వేధంతలు కోకాపేట చైతన్య ప్రభు గారు,ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అంజనా దేవి ,అకడమిక్ హెడ్ బాలాజీ , ఇస్నాపూర్ ప్రిన్సిపాల్ కృష్ణవేణి , కోకాపేట్ ప్రిన్సిపాల్ దీపిక మరియు అల్మాస్గూడ, నాగోల్, ఇస్నాపూర్, కోకాపేట్ ఉపాధ్యాయురాలు ఈ సంస్కృతి కార్యక్రమం లో పాలుగోని సాధుల బతుకమ్మ పండుగని గానంగా నీర్వయించారు.





# స్థానిక సంస్థల్లో మహిళలకే అగ్ర స్థానం ?

(మొదటి పేజీ తరువాయి..)

ముందుండాలని ఆశించిన పురుష నేతల్లో ఆందోళన మొదలైంది.రాజకీయ విశ్లేషకులు చెబుతున్నదేమిటంట "మహిళా రిజర్వేషన్ వల్ల గ్రామీణ పాలనలో కొత్త శక్తులు రంగప్రవేశం చేస్తాయి. కానీ గ్రామీణ స్థాయిలో అసలు పాలనపై పట్టు మాత్రం పురుష నేతలకే కొనసాగుతుందనే వాదన కూడా వినిపిస్తోంది".

స్థానిక ప్రజలు మాత్రం ఈ పరిణామాన్ని మిశ్రమ భావాలతో స్వాగతిస్తున్నారు. కొందరు "మహిళలకు సమాన అవకాశాలు రావడం సంతోషకరం" అంటుండగా, మరికొందరు "పురుష నేతల త్యాగాలు వృథా అయ్యేలా మారిందా?" అంటూ అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.అధికారిక రిజర్వేషన్ల ప్రకటన వెలువడే వరకు ఈ ఊహాగానాలు నిజమా? కాదా? అన్న సందేహం మాత్రం రాజకీయ వర్గాలు అంగీకరిస్తున్నాయి. కానీ ఒక విషయం మాత్రం స్పష్టమే ఈ సారి కొండాపూర్ మండల కీలక పదవులు మహిళామణులు ప్రధాన పాత్ర పోషించనున్నారు

# సబ్బండ వర్ణాల ఐక్యత సద్దుల బతుకమ్మ

(మొదటి పేజీ తరువాయి..)



ఆదివారం రోజున ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పండుగలు సమాజాలను కళావంతం చేస్తాయని అన్నారు .బతుకమ్మ పండుగ బంగారు తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను ఆడపడుచుల ఆట పాటలతో సబ్బండ వర్ణాల ఐకమత్యాన్ని సహజీవన సౌందర్యాన్ని పెంపొందించి ప్రకృతి కి పెద్దపీట వేస్తుందన్నారు. రంగు రంగుల పువ్వల్లే కలసిమెలసి బతుకమ్మ, బతుకమ్మ మనబతుకు బతుకమ్మా, మన అస్తిత్వం బతుకమ్మ. ఫ్లవర్ ఫెస్టువల్ అన్నార్తుల బాధలను వరద బాధితుల పరిస్థితి అధిగమించాలని ఆకాంక్షించారు. నిరుద్యోగ, అణచివేత బాధితుల బాధలు తొలగాలని, దేశ నలుమూలల శాంతిని సంతోషాలను సహజీవనాన్ని ఇకమత్యాన్ని కోరుకుంటుందని తెలిపారు. కలర్ఫుల్ బతుకమ్మ పండుగ తెలంగాణ అస్తిత్వం, జాగృతం, యావత్ ప్రపంచం అబ్బుర పడుతోందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఎ ఎఫ్ అధ్యక్షురాలు జులేఖరుస్తుం, డా.. తౌసీఫ్, నైరూప్య చిత్రకారులు నహీంరుస్తుం, అసిస్టెంట్ ప్రొఫెసర్ రుబీనారుస్తుం, సాధిక్ మహ్మద్, ఎండి రహీం, పిబి రజిత, డి సురేష్, శ్రీను, ఆర్ అన్వేష్, మహేష్ సునిత తదితరులు పాల్గొన్నారు.

# దుర్గామాత మండపంలో సామూహిక కుంకుమార్చన.....

మద్దూర్/మేజర్ న్యూస్....

మద్దూరు మండలంలోని గాగిల్లాపూర్ గ్రామంలో మారుతి యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దుర్గామాత వద్ద అర్చకుడు పానుగంటి తిరుపతయ్య ఆధ్వర్యంలో మహిళలు సామూహిక అర్చనలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు దుర్గామాత మండపంలో ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మద్దూరు మండల అధ్యక్షులు మేక సంతోష్ కుమార్, పిఎసిఎస్ సీఈవో బోయిని శ్రీధర్, యూత్ సభ్యులు మహిళలు పాల్గొన్నారు.



సూర్య
సోమవారం 29 సెప్టెంబర్ 2025

# జెడ్పిటిసి ఎంపీపీ వేటలో ప్రధాన పార్టీలు?

## స్థానిక సంస్థల ఎన్నికల సందడి మొదలైంది
## కొండాపూర్ మండలంలో ఎస్సీ రిజర్వేషన్ హీట్
## సోషల్ మీడియాలో అనధికారిక రిజర్వేషన్ల జాబితా వైరల్
## ఆశావహులందరూ బిజీగా ఎన్నికల హడావిడి మొదలైంది
## బలమైన అభ్యర్థుల వేటలో అధిష్ఠానం
## అసంతృప్తి నాయకులకు అవకాశం ఇచ్చే వ్యూహం




**కొండాపూర్ మేజర్ న్యూస్**

కొండాపూర్ మండలంలో స్థానిక సంస్థల ఎన్నికల సందడి ప్రారంభమైంది. సుదీర్ఘకాలం తర్వాత ఎస్సీ రిజర్వేషన్ కింద ఎంపీపీ, జెడ్పిటిసి పదవులు ఖరారయ్యాయని సోషల్ మీడియాలో జాబితాలు అనధికారికంగా వైరల్ అవుతున్నాయి. దీంతో రాజకీయ వాతావరణం వేడెక్కింది. ఆశావహులు బిజీగా మారగా, ప్రధాన పార్టీలు తగిన అభ్యర్థుల వేటలో బలమైన అభ్యర్థులను ముందుకు తెచ్చి ఎంపీపీ, జెడ్పిటిసి పదవులను కైవసం చేసుకోవాలని అధిష్ఠానం వ్యూహరచన చేస్తోంది. పార్టీలోనే ఉన్న ఆశావహులను ఖరారు చేయాలా, లేక ఇతర పార్టీలలో టికెట్లు రాక అసంతృప్తిలో ఉన్న నాయకులను బరిలోకి దింపాలా అనే అంశంపై అంతర్గత చర్చలు కొనసాగుతున్నాయి. పార్టీ అభిప్రాయాలను గౌరవిస్తూ, విభేదాలను సర్దుబాటు చేస్తూ గెలుపు అవకాశాలు ఉన్న అభ్యర్థులను రంగంలోకి దింపాలని ప్రధాన పార్టీలు అధిష్ఠానం భావిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. దీంతో కొండాపూర్ మండల రాజకీయ వాతావరణం ఎన్నికల హడావిడితో మరింత వేడెక్కుతోంది.

## పురపాలక శాఖ ఆధ్వర్యంలోబతుకమ్మ సంబరాలు



**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**

తెలంగాణ సంస్కృతికి ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను శనివారం సంగారెడ్డి సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం ఆవరణలో సంగారెడ్డి మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మహిళలు సంప్రదాయబద్ధంగా పూలతో బతుకమ్మలను పేర్చి నృత్యాలు చేస్తూ ఆనందంగా వేడుకల్లో పాల్గొన్నారు. బతుకమ్మ వేడుకలు తెలంగాణ ఆత్మను ప్రతిబింబిస్తూ సమాజంలో ఐక్యత, స్నేహభావం పెంపొందించే వేదికగా నిలుస్తాయని మహిళా ఉద్యోగులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి,మహిళా ఉద్యోగులు, అధికారులు, సిబ్బంది ఉత్సాహంగా పాల్గొని బతుకమ్మ పాటలతో సంబరాలను జరుపుకున్నారు.

## మంత్రి దామోదర్ రాజనర్సింహ సమక్షంలో సుశాంత్ కుమార్ ఘనంగా జన్మదిన వేడుకలు

**రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్**

మండల కేంద్రమైన రాయికోడ్ గ్రామ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఏసయ్య మనవాడు అయిన యువ నాయకులు సుశాంత్ కుమార్ గారి జన్మదిన వేడుకలు తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ గారి సమక్షంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది శాలువాతో సన్మానించి కేక్ కట్ తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు మరియు నిండు నూరేళ్ళ చల్లగా జీవించాలని వారు దీవించారు



## ఫోరమ్ ఫర్ బెటర్ సంగారెడ్డి ఆధ్వర్యంలో భగత్ సింగ్ జయంతి

**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**



విప్లవ వీరుడు, స్వాతంత్ర సమరయోధులు, భగత్ సింగ్ జయంతి సందర్భంగా సంగారెడ్డి జిల్లా కేంద్రం లో భగత్ సింగ్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించిన ఫోరమ్ ఫర్ బెటర్ సంగారెడ్డి అధ్యక్షులు శ్రీధర్ మహేంద్ర ఈ సందర్భంగా మాట్లాడుతూ భగత్ సింగ్ అతి చిన్న వయసులోనే భారత దేశ స్వాతంత్ర్యం కోసం తన ప్రాణాలకు సైతం లెక్క చేయకుండా బ్రిటిష్ పాలకూల పై విరోచత పోరాటం చేశారని అయన ధైర్య సాహసాలు, తెగువ బ్రిటిష్ వారి గుండెల్లో దడ పుట్టించాయని అయన పోరాట స్పూర్తితో నేటి యువత ఆదర్శం గా తీసుకోని తమ చుట్టూ ఉన్న సమస్య ల మీద పోరాటం చేయాలని అన్నారు. ఈ ట్టి కార్యక్రమం ఫోరమ్ ఉపాధ్యక్షులు సజ్జద్ ఖాన్, ప్రధాన కార్యదర్శి అమిదిపురం మహేష్ కుమార్ సహకార్యదర్శి గడ్డం శ్రీకాంత్, పాండురంగం, తాంద్ర రాజు, ఎం ఎస్ న్ గిరి, పోతిరెడ్డిపల్లి యువత శ్రీకాంత్ రెడ్డి, మున్నూరు సతీష్ నితిన్,తదితరులు పాల్గొన్నారు.

## తిరుమల వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే చింత ప్రభాకర్

**సదాశివపేట సూర్య మేజర్ న్యూస్**



సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ఆదివారం తిరుమల తిరుపతి వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు.... ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో సంగారెడ్డి నియోజకవర్గ ప్రజలంతా సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు... స్వామివారిని దర్శించుకున్న వారిలో ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ తో పాటు శ్రీనివాస్, రాములు గౌడ్, ముద్ద నాగు, అమరేందర్ రెడ్డి ఉన్నారు.

## సండే మార్కెట్ లో బతుకమ్మ పండుగ.



**రామచంద్రపురం మేజర్ న్యూస్**

ఉత్తమ బతుకమ్మ లకు మొదటి 20,000/-, రెండవ 15,000/- ,ముడవ 10,000/- బహుమతులు, అలాగే ఐదుగురుకి పట్టు చీరలు కన్సోలేషన్ ప్రైజ్ లు ఇవ్వనున్నారు. రామచంద్రాపురం డివిజన్ ఓల్డ్ రామచంద్రపురం రాయసముద్రం చెరువు వద్ద ఉన్న కోనేరు లో రేపు రామచంద్రపురం గ్రామం మొత్తం పెద్ద ఎత్తున జరగనున్న బతుకమ్మ పండుగ సంబరాలు సందర్భంగా స్థానిక రామచంద్రపురం కార్పొరేటర్,జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యులు బూరుగడ్డ పుష్పనగేష్ గారు జిహెచ్ఎంసి అధికారులతో కలిసి పర్యటించి,ఏర్పాట్లను పర్యవేక్షించారు. అలాగే కోనేరు లో నీరు తీసి నూతన నీరు విడుదల చేసి ప్రజలకు అందుబాటులో ఉంచాలి అని కోరారు. అలాగే కోనేరు వద్ద లైట్ ను చుట్టూ ప్రక్కల పెట్టి ఎక్కడ చీకటి లేకుండా చూడాలని సూచించారు. అలాగే సండే మార్కెట్ లో పెద్ద ఎత్తున వేయనున్న స్టేజి మరియు సౌండ్ సిస్టం మరియు ఏర్పాట్లను కూడా పరిశీలించడం జరిగింది. వారితో ఐలాపూర్ ఐలేష్,చిగురు శ్రీను ముదిరాజ్,నాగరాజు గౌడ్,కిరణ్ గౌడ్,సంపత్ గౌడ్,రాములు యాదవ్,సంతోష్,మహిపాల్ గౌడ్,కృష్ణ,గారెల్ల శ్రీశైలం,సామ్రాట్,రఫీ,మల్లేష్,సుంకు స్వామి,రవీ గౌడ్,హన్మంతు,రమేష్,కాసాల వీరేశం,కుమ్మరి రాజు తదితరులు.





# భగత్ సింగ్ మతోన్మాదాన్ని వ్యతిరేకించాడు. సిపిఐ



**సదాశివపేట సూర్య మేజర్ న్యూస్**

భారత దేశం ముద్దు బిడ్డ, చైతన్యనికి మారు పేరు యువకుల ఆరాధ్యం షహీద్ భగత్ సింగ్ 118వ జయంతి సందర్భంగా ఆదివారం భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో సదాశివపేట్ స్థానిక కార్యాలయంలో చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఉద్దేశించి సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎంఏ రెహమాన్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం తాజుద్దీన్ సంయుక్తంగా మాట్లాడుతూ భారత దేశ స్వాతంత్రోద్యమంలో బ్రిటిష్ వారికీ వ్యతిరేకంగా ఉద్యమం జరుగుతున్న సందర్భంలో కేవలం కాంగ్రెస్ వారే ఉద్యమంలో ఉండటం వల్ల రాదని విద్యార్థులు,యువకులు కూడా ఉద్యమంలో పాల్గొనాలని కమ్యూనిస్టు లు పిలుపునిచ్చాక యువత పెద్ద ఎత్తున పాల్గొనగ అప్పటికే రష్యా సోషలిస్టు రాజ్య ప్రభావంతో అజాద్ స్థాపించిన హిందూస్తాన్ రెవల్యూషనరీ పార్టీ లో సోషలిస్టు పేరును భగత్ సింగ్ చేర్చారాని ఆ విదంగా తన లక్ష్యం సోషలిస్టు రాజ్య స్థాపనే అని ప్రకటించాడని అన్నారు. చివరగా మరణించే సమయంలో కూడా లెనిన్ రాసిన పుస్తకం చివరలో ఉంది దాన్ని పూర్తి చెయ్యడం నా చివరి కోరికగా కోరాడని,ఆ విదంగా భగత్ సింగ్ కమ్యూనిజం ఇచ్చిన స్ఫూర్తితోనే ఒక విప్లవకారుడిగా తయారయ్యాడని అన్నారు. క్షమాబిక్ష కోరితే మరణశిక్ష రద్దాయేదాని కానీ తన లక్ష్యం ముందు ప్రాణం ముఖ్యం కాదని ఉరికొయ్యలను ముద్దాడిన గొప్ప వ్యక్తని అలాంటి భగత్ సింగ్ జయంతి నేడు క్షమాబిక్ష కోరిన సావర్కర్ శిష్యులు కూడా చెయ్యడం సిగ్గేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గంగమ్మ, పూలమ్మ,దేవి గౌతమ్,గౌస్, బి పాషా ముస్తఫా తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేసిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి



**నారాయణఖేడ్ మేజర్ న్యూస్**

నారాయణఖేడ్ నియోజకవర్గం మున్సిపల్ పట్టణంలోని ఎమ్మెల్యే స్వగృహంలో ఆదివారం మనూర్ మండలంకు సంబంధించిన సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే సంజీవరెడ్డి ఆదేశాల మేరకు లబ్ధిదారులకు అందజేసిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డిమంగలి నర్సిములు 32,000 పోచారం నాగశెట్టి 60,000 శేరి కాషామ్మ కళ్యాణ లక్ష్మిచెక్కు లబ్ధిదారులకు అందజేసిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి అనంతరం చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్క పేదవాడికి ప్రతి ఒక్క పథకం అందే విధంగా మా ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే అన్నారు గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కళ్యాణ లక్ష్మి చెక్కులు మరియు షాదీ ముబారక్ చెక్కులు ఇవ్వడానికి 2 నుండి 3 సంవత్సరలే కాకుండా ఏకంగా 8 సంవత్సరాల చెక్కును శంకరంపేట్ మండలానికి చెందిన ఇసుకపాయల్ తండా లో ఒక పేద మహిళ కుటుంబం వారి యొక్క కుమార్తె వివాహం చేస్తే కళ్యాణ లక్ష్మి చెక్కు వచ్చిన ఇవ్వకుండా ఏకంగా చెక్కును చింపేసిన ఘనత బిఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే కి దక్కిందని వారు అన్నారు ఇంకా అలాంటి చెక్కులు ఉన్నాయని ఒక్కో చెక్కు అయితే అది కాంగ్రెస్ పార్టీ వాడు అని తెలిస్తే చాలు ఆ చెక్కును ఇవ్వకుండా చింపేసిన రోజులు కూడా ఉన్నాయని అన్నారు మా ప్రజా ప్రభుత్వం కానీ పార్టీలకు అతీతంగా ఒక ఆడబిడ్డను కష్టపెట్టాలని ఉద్దేశం దూర్బుద్ధితో లేకుండా ప్రతి ఒక్కరికి పార్టీతో సంబంధం లేకుండా చెక్కులను వచ్చిన వెంటనే వారికి అందజేస్తున్నామని ఈ సందర్భంగా రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం ద్వారా ప్రతి పేదవాడికి 10 లక్షల రూపాయల వరకు ఆసుపత్రి వైద్యానికి మా ప్రభుత్వం అందిస్తుందని దానిని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని వారు అన్నారు పేదలకు కడుపునిండా అన్నం పెరట్టాలన్న ఉద్దేశతో అర్హులైన ప్రతి ఒక్కరికి సన్న బియ్యం అందిస్తూన్నామని అలాగే 10 సంవత్సర కాలం నుండి రేషన్ కార్డు కోసం ఎదురుచూస్తున్న వారి కలలను నిజం చేసి తన రేషన్ కార్డులను అందిస్తున్నామని అలాగే ఇండ్లు లేని నిరుపేదలకు 5 లక్షల రూపాయలతో ఇందిరమ్మ ఇండ్ల పేదలకు అందిస్తున్నాం అని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి అన్నారు ఈ కార్యక్రమంలో వారి వెంట కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు మహిళలు పెద్దలు తదితరులు పాల్గొన్నారు



# పాదయాత్ర గా వచ్చి అమ్మవారిని దర్శించుకున్న భక్తులు



**రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్**

దేవి నవరాత్రులలో భాగంగా సంగారెడ్డి జిల్లా మండల కేంద్రమైన రాయికోడ్ లోని ముమ్మదేవి అమ్మవారు ఆదివారం శ్రీమహాలలక్ష్మి గా భక్తులకు దర్శనమిచ్చారు,ఈ సందర్భంగా పలువురు భక్తులు జహీరాబాద్ నుండి రాయికోడ్ వరకు భక్తిశ్రద్ధలతో అమ్మవారి నామస్మరణ చేసుకుంటూ పాదయాత్రగా వచ్చి శ్రీమహాలక్ష్మి దేవిని దర్శించుకున్నారు.

# అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే

**నారాయణఖేడ్ మేజర్ న్యూస్**



నారాయణఖేడ్ నియోజకవర్గంలోని మనూ ర్ మండల పరిది ,లోని బోరంచ గ్రామంలో సుప్రసిద్ధ దేవాలయం శ్రీ నల్ల పోచమ్మ ఆలయంలో ఆదివారం శ్రీ దేవి నవరాత్రి ఉత్సవాలలో బాగంగా అమ్మవారి మహాశక్తి శ్రీ మహాచండీ దేవి రూపంలో దర్శనమిస్తున్న శ్రీ నల్ల పోచమ్మ అమ్మవారిని దర్శించుకునీ ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు తీసుకొని నారాయణఖేడ్ ప్రజలు ఎల్లప్పుడూ బాగుండాలని ఆ అమ్మవారిని కోరుకున్న ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ఈ కార్యక్రమంలో వారి వెంట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు భోజీ రెడ్డి యువ నాయకులు లోకేష్ రెడ్డి తాజా మాజీ సర్పంచ్ గుండె రావు పాటిల్, ఆలయ కమిటీ అధ్యక్షుడు మల్లప్ప, ఆలయ ఏవో శివరుద్రప్ప తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు



# తుల్జాపూర్ లో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు

**సదాశివపేట సూర్య మేజర్ న్యూస్**

మహారాష్ట్రలోని శ్రీ తుల్జాపూర్ గ్రామం నందు స్వయంబుగా వెలిసిన శ్రీ తుల్జా భవాని దేవి నవరాత్రుల సందర్భంగా రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులుమామిడి రాజు తన కుటుంబ సభ్యులతో కలిసి తుల్జా అంబాయి అమ్మవారికి ప్రత్యేక అభిషేకము, దీక్ష సంకల్పము, గోందాలము, స్పర్శ దర్శనము, జోగు వంటి కార్యక్రమాలను ఆలయ పురోహితులు పండిత్ రోహిత్ కదం పరమేశ్వర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ప్రజల కష్టాలను తీరుస్తూ, కోరిన వారికి కొంగు బంగారమై భక్తుల కోరిన కోరికలు నెరవేరుస్తున్నటు వంటి మహా శక్తి అమ్మవారని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. తదుపరి తన మాతృమూర్తి అయిన క్రీ. శే. పులిమామిడి బాగమ్మ జ్ఞాపకార్థం భక్తులందరికి మహా అన్నదాన వితరణ కార్యక్రమాన్ని తన సతీమణి పులిమామిడి మమత, కుమార్తె మాధవి, తనయుడు మనోజ్ మరియు పి. ఎం. ఆర్ యువసేన సభ్యులతో కలిసి నిర్వహించారు. ఇట్టి



కార్యక్రమంలో తాలెల్మ రాము, రాణి, చంద్రశేఖర్, అఖిల్, పరమేష్, విగ్నేష్, సంజయ్, సోమ శంకర్ మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# డబుల్ బెడ్ రూమ్ కాలనీ ని సందర్శించిన శివరాజ్ పాటిల్



**సదాశివపేట సూర్య మేజర్ న్యూస్**

సదాశివపేట పట్టణంలోని డబుల్ బెడ్ రూమ్ కాలనీలో ఆదివారం కాలనీవాసులను కలిసి వాళ్ల యోగక్షేమాలు మరియు వాళ్ళ సమస్యలు, మరియు కాలనీలో ఉన్న సమస్య లు తెలుసుకోవడం కోసం శివరాజ్ పాటిల్ కాలనీ సందర్శించారు. ముఖ్యంగా కాలనీ లో వర్షాల కారణంగా రోడ్లు పడవటం పురపాలక సంఘము వారు చేత సేకరించకపోవటం మరియు స్ట్రీట్ లైట్స్ సమస్యలు ఉన్నాయి ఈ సమస్యలను శివరాజ్ పాటిల్ దృష్టికి తీసుకు వచ్చిన కాలనీ వాసులు శివరాజ్ పాటిల్ మాట్లాడుతూ కాలనీ లో సమస్యలను నా శక్తి మేరకు సొంత నిధులతో చేపిస్తాను అని మాట ఇవ్వడం జరిగింది.. అలాగే కాలనీ వాసులు దసరా పండుగ తరువాత పెద్ద ఎత్తున శివరాజ్ పాటిల్ ఆధ్వర్యంలో %దీ=ా% పార్టీ లో చేరుతం అని చెప్పడం జరిగింది.. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ శివరాజ్ పాటిల్ వైస్ చైర్మన్ చింతాగోపాల్, కౌన్సిలర్స్ విద్యాసాగర్ రెడ్డి , వీరేశం, ఇంద్ర మోహన్ గౌడ్, కోడూరు అంజయ్య, ప్రకాష్ సత్యనారాయణ సూర్ రెడ్డి,ప్రవీణ్,కాలనీవాసులు పాల్గొనడం జరిగింది

# ఘనంగా అట్ల బతుకమ్మ శరన్నవరాత్రి ఉత్సవాలు





**కొల్చారం మేజర్ న్యూస్.**

మెదక్ జిల్లా కొల్చారం మండలం లో ఘనంగా బతుకమ్మ శరన్నవరాత్రి ఉత్సవాలు కన్నుల పండగ గా జరుపుకుంటున్నారు ఏడవ రోజు కావడంతో దుర్గాదేవినీ వివిధ రూపాల్లో పూజలు అందుకున్న దుర్గామాత ఆదివారం కొల్చారంలో అట్లా బతుకమ్మ కావడంతో ఆడపడుచులు బతుకమ్మ గౌరమ్మను రంగురంగుల పూలతో అందంగా అలంకరించి బతుకమ్మ వేడుకల్లో ఆటలు ఆడి పాటలు పాడి సంతోషాలను వ్యక్తం చేశారు కొల్చారం శివాలయం మఠం లో కొలువుదీ రిన దుర్గ భవానినీ రోజుకో రూపంలో పూజలు చేస్తూ భక్తులు తమ శక్తి మేర పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు ఈ పూజ కార్యక్రమంలో పట్లోరి అనుష కిరణ్ పూజ కార్యక్రమాలు నిర్వహించారు వేద పండితులు కోలాచలం శ్రీనివాస శర్మ వేద మంత్రాలతో పూజా కార్యక్రమాలు జరిపించారు అనంతరం దంపతులకు తీర్థ ప్రసాదాలు అందించి దీవించారు ఈ కార్యక్రమంలో జూలకంటి సంగమేశ్వర నాగేందర్ ముత్యం రఘు ఆనంద్ గంగసాని రాజిరెడ్డి చెన్నయ్య పెద్దపురం అశోక్ రమేష్ పాంద్ర అఖల్ దేవన్న గారి ప్రశాంత్ రాజేందర్ గౌడ్ చిన్న రాములు ఆకుల సిద్ధిరాములు కృష్ణ శ్రీధర్ గౌడ్ వనమాల శ్రీధర్ తమ్మలి సంతోష్ తదితరులు పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.

# గుడుంబా స్థావరాలపై ఎక్సైజ్ పోలీసుల దాడులు.....



**మద్దూర్/దూల్మిట్ట,మేజర్ న్యూస్...**

దూల్మిట్ట మండలంలోని శివాలితండా, హనుమతండ, మల్లన్న గుట్ట తండా, రెడ్యా నాయక్ తండాలలో గుడుంబా స్థావరాలపై ఎక్సైజ్, టాస్క్ ఫోర్స్ అధికారులు ఆదివారం దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా చేర్యాల ఎక్సైజ్ సీఐ పీ నరసింహులు మాట్లాడుతూ ఎక్సైజ్ శాఖ ఉన్నత అధికారుల ఆదేశానుసారం తండాలలోని పలు ఇండ్లలో తనిఖీలు చేపట్టగా శివాలితండాకు చెందిన లకావత్ లక్ష్మీ వద్ద 19 లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకొని ఆమెపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. గుడుంబా తయారుచేసిన అమ్మిన వారిపై కేసులు నమోదు చేయనున్నట్లు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మెదక్ డివిజన్ సిఐ పి వీణ, ఎస్సై సరిత, సువర్ణ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి అండగా నిలిచిన స్నేహితులు.....

**కుకునూరుపల్లి,మేజర్ న్యూస్...**

తిమ్మారెడ్డిపల్లి గ్రామానికి చెందిన ఎర్రం బాలు ఇటీవలి అకాల మరణం చెందాడు విషయం తెలుసుకొని కుకునూరుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యా అభ్యసించిన 1996-97 ఎస్ఎస్సి బ్యాచ్ స్నేహితులు ఆదివారం ఎర్రం బాబు కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి మనోధైర్యాన్ని కల్పించారు. బాధిత కుటుంబానికి 71500 రూపాయలు అందజేశారు. ఈ కార్యక్రమంలో1996-97 పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.



# స్థానిక సంస్థల రిజర్వేషన్లు



**మేజర్ న్యూస్, నంగునూరు:-**

సిద్ధిపేట నియోజకవర్గంలోని వివిధ మండలాల మండల పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గాల(ఎంపీటీసీ) రిజర్వేషన్లు ఖరార్ అయ్యాయి.నంగునూరు మండల ఎంపీటీసీ, సర్పంచుల రిజర్వేషన్ల వివరాలు ఇలా ఉన్నాయి...

ఎంపీటీసీ రిజర్వేషన్లు...

నంగునూరు జడ్పీటీసీ పదవి బీ సీ మహిళకు రిజర్వ్ కాగా, నంగునూరు ఎంపీపీ పదవి బీసీ జనరల్ కేటగినికి రిజర్వు అయింది. నంగునూరు ఎంపీటీసీ స్థానం ఎస్సీ జనరల్ కేటగిరీకి, ఖానాపూర్ ఎస్సీ మహిళకు రిజర్వ్ అయింది. పాలమాకుల, రాజగోపాలపేట, ఖాతా ఎంపీటీసీ స్థానాలు బీసీ జనరల్ కేటగిరీకి, మగ్దుంపూర్, తిమ్మాయిపల్లి ఎంపీటీసీ స్థానాలు బీసీ మహిళలకు కేటాయించారు. గట్ల మల్యాల, బద్ది పడగ ఎంపీటీసీ స్థానాలు అన్ రిజర్వుడ్ జనరల్ కేటగిరీకి, నర్మెట, అక్కెనపల్లి ఎంపీటీసీ స్థానాలు అన్ రిజర్వుడ్ మహిళలకు దక్కాయి.

**సర్పంచి పదవుల రిజర్వేషన్లు**

సిద్దిపేట నియోజకవర్గంలోని నంగునూరు, చిన్నకోడూరు, నారాయణరావుపేట, సిద్దిపేట అర్బన్, సిద్దిపేట రూరల్ మండలాల గ్రామపంచాయతీల సర్పంచ్ పదవుల రిజర్వేషన్లు ఖరారయ్యాయి. నంగునూరు మండలంలో సంతోష్ నగర్ సర్పంచి పదవి ఎస్టీ జనరల్ కు కేటాయించారు. మగ్దుంపూర్, నంగునూరు, ఘనపురం ఎస్సీ జనరల్ కు, బద్దిపడగ, ఖాతా సర్పంచి పదవులు ఎస్సీ మహిళలకు రిజర్వు అయ్యాయి. అంక్షాపూర్, ఖానాపూర్, సిద్ధన్నపేట, రాంపూర్, మైసంపల్లి బీసీ జనరల్ కు, రాజగోపాలపేట, పాలమాకుల, ముంద్రాయి, కోనాయిపల్లి, దుర్గపల్లి గ్రామాలు బీసీ మహిళలకు రిజర్వ్ అయ్యాయి. తిమ్మాయిపల్లి, అక్కెనపల్లి, అప్పలాయ చెరువు, వెంకటాపూర్ అన్ రిజర్వుడ్ కేటగిరీకి, గట్ల మల్యాల, నర్మెట, కొండం రాజు పల్లి, జేపీ తాండా అన్ రిజర్వుడ్ మహిళలకు కేటాయించారు.

# ఘనంగా బహుజన బతుకమ్మ సంబరాలు






## అనితకుమారి

**రామాయంపేట మేజర్ న్యూస్**

నిజాంపేట మండల పరిధిలోని కల్వకుంట గ్రామంలో ఆదివారం బహుజన బతుకమ్మ పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అరుణోదయ సాంస్కృతిక సమైక్య రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సి అనిత కుమారి, హాజరై డాక్టర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి అమరవీరులకు నివాళులర్పించి గ్రామ మహిళలచే బతుకమ్మ ఆటపాటలతో అలరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఊరూరా వాడవాడల్లో ఆడపడుచులు బతుకమ్మ ఆడి తెలంగాణ సాంస్కృతిని చాటి చెప్పాలన్నారు. అమరవీరుల త్యాగఫలమే తెలంగాణ అని తెలంగాణ పోరాట అమరవీరులకు ఉద్యమాభివందనాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అరుణోదయ సాంస్కృతిక రాష్ట్ర అధ్యక్షులు ఏపూరి మసులూరు, అమరవీరుల బంధుమిత్రుల రాష్ట్ర కన్వీనర్ దేగల రమ, రైతు కూలీ సంఘం ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షులు కార్యదర్శి బోనాల స్వామి, సూరంపల్లి మహేందర్, మేగల రాములు మహేష్, కీసర, ఎల్లం, తెలంగాణ ప్రజా ఫ్రంట్ రమేష్ గౌడ్, ఎమ్మార్పీఎస్ టీఎస్ గర్గుల శ్రీనివాస్, బీఎస్పీ పోతారం రాజు, రాజేష్, గన్నారం వెంకట గౌడ్, వల్లపు స్వామి, జోగేల్లిరాజు పాల్గొన్నారు.

## ఘనంగా బతుకమ్మ సంబరాలు..



**పెద్ద శంకరంపేట్ మేజర్ న్యూస్**

పెద్ద శంకరంపేట తో పాటు ఆయా గ్రామాల్లో ఆదివారం అట్ల బతుకమ్మ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు.. మహిళలు వివిధ రకాల పూలతో బతుకమ్మలను పేర్చి పలు దేవాలయాల వద్ద ప్రధాన కూడలిలో బతుకమ్మ ఆటలు ఆడుతూ పాటలు పాడుతూ సంబరాలు జరుపుకున్నారు. అనంతరం బతుకమ్మ కుంట తిరుమలాపూర్ చెరువు ఆయా గ్రామాలలో సమీప చెరువులలో బతుకమ్మను నిమజ్జనం చేశారు.... ఈ కార్యక్రమంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## డబుల్ బెడ్ రూమ్ కాలనీ ని సందర్శించిన శివరాజ్ పాటిల్

**సదాశివపేట సూర్య మేజర్ న్యూస్**



సదాశివపేట పట్టణంలోని డబుల్ బెడ్ రూమ్ కాలనీలో ఆదివారం కాలనీవాసులను కలిసి వాళ్ల యోగక్షేమాలు మరియు వాళ్ళ సమస్యలు, మరియు కాలనీలో ఉన్న సమస్య లు తెలుసుకోవడం కోసం శివరాజ్ పాటిల్ కాలనీ సందర్శంచారు. ముఖ్యంగా కాలనీ లో వర్షాల కారణంగా రోడ్లు పడవటం పురపాలక సంఘము వారు చేత సేకరించకపోవటం మరియు స్ట్రీట్ లైట్స్ సమస్యలు ఉన్నాయి ఈ సమస్యలను శివరాజ్ పాటిల్ దృష్టికి తీసుకు వచ్చిన కాలనీ వాసులు శివరాజ్ పాటిల్ మాట్లాడుతూ కాలనీ లో సమస్యలను నా శక్తి మేరకు సొంత నిధులతో చేపిస్తాను అని మాట ఇవ్వడం జరిగింది.. అలాగే కాలనీ వాసులు దసరా పండుగ తరువాత పెద్ద ఎత్తున శివరాజ్ పాటిల్ ఆధ్వర్యంలో %దీ=వా% పార్టీ లో చేరుతం అని చెప్పడం జరిగింది.. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ శివరాజ్ పాటిల్ వైస్ చైర్మన్ చింతాగోపాల్, కౌన్సిలర్స్ విద్యాసాగర్ రెడ్డి , వీరేశం, ఇంద్ర మోహన్ గౌడ్, కోడూరు అంజయ్య, ప్రకాష్ సత్యనారాయణ సూర్ రెడ్డి,ప్రవీణ్,కాలనీవాసులు పాల్గొనడం జరిగింది

## దేవీ నవరాత్రులు అన్నదాన కార్యక్రమం పాల్గొన్న రమణ ఈశ్వర్

**రామచంద్రపురం మేజర్ న్యూస్**



దసరా తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని నవరాత్రుల సందర్భంగా ఉస్మాన్ నగర్ లోని బీమాక్ కాలనీలో చండీ హెూమం నిర్వహించారు. తరువాత అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. దీనిలో తెల్లాపూర్ నైబార్హుడ్ అధ్యక్షులు రమణ ఈశ్వరగారి, బీమాక్ కమిటీ అధ్యక్షులు శివనారాయణ, సభ్యులు గోవర్ధన్, రవీందర్ మరియు కాలనీ వాసులు పెద్దసంఖ్యలో తదితరులు పాలుగొన్నారు,



## జోరుగా కొనసాగుతున్న సద్దుల బతుకమ్మ ఏర్పాట్లు

**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**




సద్దుల బతుకమ్మ పండుగ ఏర్పాట్లు సంగారెడ్డిలో మొదలయ్యాయి సోమవారం జరగనున్న సద్దుల బతుకమ్మ పండగ ఏర్పాట్లను చెరువు కట్ట వద్ద పిసిసి ప్రధాన కార్యదర్శి తోపాజి అనంత కిషన్, కూన సంతోష్, కిరణ్ గౌడ్ పరిశీలించారు. ఈసారి ప్రత్యేక ఆకర్షణగా 30 ఫీట్ల సద్దుల బతుకమ్మను ప్రత్యేకంగా రూపొందించారు ఈ బతుకమ్మకు 350 టన్నుల పూలు ఉపయోగిస్తున్నామని తోపాజి అనంత కిషన్ తెలిపారు. ఈసారి సద్దుల బతుకమ్మ ఉత్సవాలు సంగారెడ్డిలో జగ్గారెడ్డి గారి ఆధ్వర్యంలో అంబరాన్ని అంటుతాయని సంగారెడ్డి లోని మహిళలు బతుకమ్మలతో చెరువు కట్ట వద్దకు వచ్చి కళాకారుల పాటలతో ఆటలతో జరుగు ఈ ఉత్సవాన్ని తిలకించగలరని కోరారు ఈ కార్యక్రమంలో గంగేరి శ్రీహరి,మాజీ కౌన్సిలర్ నాగరాజు, రాజు తదితరులు పాల్గొన్నారు.



# అక్టోబర్ 11 నుండి ఇర్ఫాని దర్గా ఉర్సు ఉత్సవాలు

## హజ్రత్ హకీమ్ ఒమర్ బిన్ అహ్మద్ సజ్జద్ యే నషీన్ బార్గ ఇర్ఫానీ చేతుల మీదగా పోస్టర్ ఆవిష్కరణ



**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**

సంగారెడ్డి పట్టణ శివారులోని హజ్రత్ మౌలానా అల్ హజ్ హబీబ్ అహ్మద్ బిన్ ఒమర్ అల్ మారూఫ్ హబీబ్ ఇర్ఫాన్ అలీ షా బంద నవాజి (ఇర్ఫాని దర్గా) 23వ ఉర్సు ఉత్సవాలు వచ్చేనెల 11 నుండి రెండు రోజుల పాటు జరుగనున్నాయని పీఠాధిపతి హజ్రత్ హకీమ్ ఒమర్ బిన్ అహ్మద్ సజ్జద్ యే నషీన్ బార్గ ఇర్ఫానీ తెలిపారు. ప్రతి ఏడాది రెండు రోజుల పాటు జరిగే ఈ ఉత్సవాలకు పెద్ద ఎత్తున భక్తులు హాజరై మొక్కులు తీర్చుకుంటారని తెలిపారు. మొదటి రోజైన 11వ తేదీ సంగారెడ్డిలోని జామియా మస్జిద్ నుండి సాయంత్రం 5 గంటలకు గంధం ఊరేగింపు, రాత్రి 8గంటలకు ఇర్ఫాని దర్గాలో గంధారాధన, 9 గంటలకు ఆల్ ఇండియా ముషాయిరా ఉంటుందని అన్నారు. రెండవ రోజు 12వ తేదీ సాయంత్రం దీపారాధన, ఖవ్వాలి, అన్నదాన కార్యక్రమం ఉంటుందని తెలిపారు. ఉత్సవాలలో వివిధ దర్గాల పీఠాధిపతులు హాజరు కానున్నారని తెలిపారు. భక్తులు ఉత్సవాల్లో అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఇర్ఫానీ దర్గా పీఠాధిపతి హజ్రత్ హకీమ్ ఒమర్ బిన్ అహ్మద్ సజ్జద్ యే నషీన్ బార్గ ఇర్ఫానీ కోరారు. పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో అహ్మద్ బిన్ ఉమర్ ఇర్ఫానీ, నోమాన్ బిన్ ఉమర్ ఇర్ఫానీ, ఆర్గనైజింగ్ ఇంచార్జ్ దర్గా కమిటీ షేక్ షకీల్ అహ్మద్ ఇర్ఫానీ, షబ్బీర్ అహ్మద్ హష్మీ, సయీద్ బిన్ సాలెహ్, మహమ్మద్ బిన్ యహియ ఇర్ఫానీ, సలీమ్ ఖాన్,మీర్ అసద్ అలీ ఇర్ఫానీ, అతర్ గౌస్వి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ మహాచండి దేవిగా వనదుర్గమ్మ...

**పాపన్నపేట మేజర్ న్యూస్:**



ప్రసిద్ధి చెందిన పవిత్ర పుణ్యక్షేత్రమైన ఏడుపాయల వనదుర్గాదేవి క్షేత్రంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు కన్నుల పండువగా కొనసాగుతున్నాయి. ఏడవ రోజు ఆదివారం నాడు వనదుర్గామాతను శ్రీ మహా చండీ దేవి (కాళరాత్రి) రూపంలో, నారింజ చీర, వివిధ రకాల పుష్పాలతో అందంగా అలంకరించారు. ఆలయ ఆవరణలో ఉన్న గోకుల్ షెడ్ లో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. వేకువ జాము నుంచే ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు కొనసాగిస్తూ భక్తులకు అమ్మవారి దర్శనం కల్పిస్తున్నారు. ప్రతిరోజు నిత్యాన్నదానం కొనసాగుతుంది. ఆయా కార్యక్రమాల్లో ఆలయ సిబ్బంది, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

నేడు శ్రీ సరస్వతి దేవి దేవిగా వన దుర్గమ్మ దర్శనం

దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగ ఎనిమిదవ రోజైన సోమవారం వనదుర్గామాత శ్రీసరస్వతి దేవి రూపంలో తెలుపు రంగు వస్త్రంలో భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు.

# రామేశ్వరంబండలో ఘనంగా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు

## సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ అంతిరెడ్డిగారి ధరణి అంతిరెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు



**పటాన్ చెరు మేజర్ న్యూస్**

టాన్ చెరు మండలం రామేశ్వరంబండ గ్రామంలో సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ అంతిరెడ్డిగారి ధరణి అంతిరెడ్డి ఆధ్వర్యంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఆదివారం ఏడవ రోజు శ్రీ దుర్గా మాత, శ్రీ మహాచండీ దేవి రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. మాజీ సర్పంచ్ అంతిరెడ్డిగారి ధరణి అంతిరెడ్డి ఆధ్వర్యంలో అమ్మవారి మండపం వద్ద గ్రామస్తులతో కలిసి చండీ హెూమం నిర్వహించారు. అదేవిధంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అంతిరెడ్డిగారి ధరణి అంతిరెడ్డి మాట్లాడుతూ... విజయదశమి పండగను పురస్కరించుకొని శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా రోజువారీగా శ్రీ దుర్గామాత అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేపడుతున్నమని తెలిపారు. ప్రతిరోజు గ్రామంలో అమ్మవారి మండపం వద్ద అన్నదాన కార్యక్రమం కొనసాగుతుందని చెప్పారు. అమ్మవారి దయతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రామేశ్వరంబండ ఉప సర్పంచ్ నాగేష్, ఆంజనేయులు, జనార్ధన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, శివశంకర్, లక్ష్మారెడ్డి, పాండు, దానయ్య, రమేష్, సురేష్, చంద్రశేఖర్ రెడ్డి, అంతిరెడ్డిగారి చంద్రశేఖర్ రెడ్డి, అంతిరెడ్డిగారి జీవన్ రెడ్డి, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు, చిన్నారులు, పాల్గొన్నారు.

# గుడుంబా స్థావరాలపై ఎక్సైజ్ పోలీసుల దాడులు



**మద్దూర్/దూల్మిట్ట,మేజర్ న్యూస్...**

దూల్మిట్ట మండలంలోని శివాలితండా, హనుమతండ, మల్లన్న గుట్ట తండా, రెడ్యా నాయక్ తండాలలో గుడుంబా స్థావరాలపై ఎక్సైజ్, టాస్క్ ఫోర్స్ అధికారులు ఆదివారం దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా చేర్యాల ఎక్సైజ్ సీఐ పీ నరసింహులు మాట్లాడుతూ ఎక్సైజ్ శాఖ ఉన్నత అధికారుల ఆదేశానుసారం తండాలలోని పలు ఇండ్లలో తనిఖీలు చేపట్టగా శివాలితండాకు చెందిన లకావత్ లక్ష్మీ వద్ద 19 లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకొని ఆమెపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. గుడుంబా తయారుచేసిన అమ్మిన వారిపై కేసులు నమోదు చేయనున్నట్లు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మెదక్ డివిజన్ సిఐ పి వీణ, ఎస్సై సరిత, సువర్ణ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో శ్రమదాన కార్యక్రమం....

**మద్దూరు/మేజర్ న్యూస్....**




మద్దూరు మండలంలోని లద్నూర్ గ్రామంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఎన్ఎస్ఎస్ శీతాకాల ప్రత్యేక శిబిరంలో భాగంగా ఆదివారం విద్యార్థులు శ్రమదాన కార్యక్రమాన్ని చేపట్టారు. గ్రామంలోని ఆంజనేయస్వామి దేవాలయం, శివాలయంలో పెరిగిన పిచ్చి మొక్కలను గడ్డిని ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు తొలగించి ఆలయ పరిసరాలను శుభ్రం చేశారు. ఈ సందర్భంగా గ్రామ మాజీ ఎంపీటీసీ సలేంద్రి యాదగిరి మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు సామాజిక సేవా కార్యక్రమాలలో భాగస్వాములు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ శ్రీనివాస్, అధ్యాపకులు బాలసిద్దయ్య విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# దుర్గామాత మండపం వద్ద మహా అన్నదానం....

**మద్దూర్/మేజర్ న్యూస్....**

మద్దూరు మండలంలోని వల్లంపట్ల గ్రామంలో కనకదుర్గ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దుర్గామాత మండపం వద్ద గ్రామ హెల్పింగ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ సభ్యులు మాట్లాడుతూ గ్రామంలో కనకదుర్గ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దేవి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ఈ కార్యక్రమానికి సహకరించిన గ్రామస్తులకు యూత్ సభ్యులకు కనకదుర్గ యూత్ అసోసియేషన్ సభ్యులకు హెల్పింగ్ హాండ్స్ ఫౌండేషన్ తరపున ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

## నంగునూరు తహశీల్దార్ గా మాధవి



**మేజర్ న్యూస్, నంగునూరు:-**
నంగునూరు ఇంచార్జి తహశీల్దార్ గా పి.మాధవి ఆదివారం భాద్యతలు చేపట్టారు.ఇక్కడ పనిచేసిన జి.సరిత మర్కుక్ మండలానికి బదిలీ పై వెళ్ళారు.నారాయణరావుపేట డిప్యూటీ తహసిల్దార్ గా పనిచేసిన మాధవి నంగునూరు మండలానికి బదిలీ పై వచ్చారు. తహసీల్దార్ కార్యాలయం సిబ్బంది స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలియజేశారు.

## అసిస్టెంట్ లేబర్ అధికారిగా ఎన్నికైన నవీన్ గౌడ్

**దుబ్బాక మేజర్ న్యూస్:**



ఆదివారం రోజున ప్రకటించిన గ్రూప్ – II ఫలితాలలో జోన్ –2 లో అసిస్టెంట్ లేబర్ అధికారిగా దుబ్బాక పట్టణానికి చెందిన యడారం నవీన్ గౌడ్ ఎన్నికయ్యారు. తండ్రి చిన్న తనములోనే అనారోగ్యంతో మరణించిన పట్టువదలని విక్రమార్కుడిలా కష్టపడి 2018 లో పంచాయతీ కార్యదర్శిగా గ్రూప్ –4 ఉద్యోగాలు సాధించిన నవీన్ గౌడ్ 2020 లో హాస్టల్ వార్డెన్ గా విధులు నిర్వహిస్తు ప్రస్తుతం అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ గా ఎంపికయినందుకు గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## నా చావుతోనైన న్యాయం చేయండి..

### సూసైడ్ నోట్ రాసి..
### ఆర్మీ జవాన్ ఆత్మ హత్యయత్నం....



**దుబ్బాక మేజర్ న్యూస్:**
ఆస్తి తగాదాలతో ఆర్మీ సైనికుడుఆత్మహత్యాయత్నానికి పాల్పడి ఆసుపత్రిలో ప్రాణాపాయ స్థితిలో కొట్టుమిట్టాడుతున్న హృదయ విధాకార సంఘటన దుబ్బాక మండల పరిధిలోని చీకోడ్ గ్రామంలో ఆదివారం చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన దొడ్ల అశోక్ గౌడ్ ఆర్మీలో సైనికుడిగా విధులు నిర్వహిస్తున్నాడు. ఆస్తి పంపకాల్లో కుటుంబ సభ్యుల మధ్య గత కొంత కాలంగా గొడవలు జరుగుతున్నాయని. ఆస్తి పంపకాల్లో వాటా ఇవ్వడంలేదని తన తల్లి సులోచన తమ్ములు అరుణ్ కుమార్ ప్రవీణ్ కుమార్ లతో పాటు వీరికి సహకరిస్తున్న ఇదే గ్రామానికి చెందిన చెలుకల నర్సారెడ్డి జి శ్రీనివాస్ గౌడ్ జి అంజలిలే బాధ్యులని సూసైడ్ నోట్ రాసి సెల్ఫీ వీడియో తీసి గుర్తు తెలియని మాత్రలు వేసుకున్నాడని. నా చావుతోనైనా సమాధానం దొరుకుతుందని సూసైడ్ నోట్ లో పేర్కొన్నాడు. తన భార్య పల్లవికి పిల్లలు హృదయ శివేంద్ర, బాబాయి రమేశ్ గౌడ్ పిన్ని సన్నీ బన్నీ మిత్రుడు సుధాకర్ లకు ఇక సెలవంటూ బాధాతప్త హృదయంతో మాత్రలు మింగాడని. అశోక్ ప్రస్తుతం సిద్దిపేట ప్రైవేటు ఆసుపత్రిలో ప్రాణాపాయ స్థితిలో చికిత్స పొందుతున్నాడు.

## నేడు బతుకమ్మ పండుగ సందర్భంగా పెద్ద చెరువు ను పరిశీలించిన.. జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు అనంతుల శ్రీనివాస్..

**దుబ్బాక మేజర్ న్యూస్:**
నేడు బతుకమ్మ పండుగ సందర్భంగా దుబ్బాక పట్టణ పెద్ద చెరువును పరిశీలించిన జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు అనంతుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో పరిశీలన చేశారు. నేడు బతుకమ్మ పండుగ సందర్భంగా మహిళలకు పట్టణ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా ప్రశాంతంగా బతుకమ్మలను నిమర్జనం చేసేటట్లు చూడాలని అన్నారు. ఆయనతో పాటు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శరన్నవరాత్రి ఉత్సవాలు.

## కత్తి కార్తీక గౌడ్ ప్రత్యేక పూజలు.





**దుబ్బాక మేజర్ న్యూస్:**
దుబ్బాక మండల పరిధిలోని పెద్దగుండవెల్లి గ్రామంలో శ్రీదేవి శరన్నవరాత్రుల పర్వదినాలను పురస్కరించుకుని దుర్గాభవాని ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన వరి మండపంలో ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి హాజరైన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు కత్తి కార్తీక గౌడ్. ఉత్సవ కమిటీ సభ్యుల ఆహ్వానాన్ని స్వీకరించి ప్రత్యేక పూజలలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా గ్రామ ప్రజలందరూ దుర్గమ్మ ఆశీస్సులతో అష్టైశ్వర్యాలుపొంది పాడిపంటలతో అభివృద్ధి చెందాలని వారు ఆకాంక్షించారు. ప్రతి ఇంటా సుఖసంతోషాలు వెల్లివిరియాలని ఆరోగ్యం ఐశ్వర్యంతో గ్రామం చక్కగా వర్ధిల్లాలని ఆమె ఆశించారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొని, భక్తులకు అన్న ప్రసాదం వితరణ చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పంజా సత్యం తాళ్ల మల్లారెడ్డి చందిరి వేణుగోపాల్ రెడ్డి మాల యాదగిరి దొడ్ల గంగారం హబ్సిపురం సురేష్ కొత్త దేవి రెడ్డి పరశురామ్ తదితరులు పాల్గొన్నారు.

## దుర్గామాత మండపం వద్ద మహా అన్నదానం....

**మద్దూర్/మేజర్ న్యూస్...**



మద్దూరు మండలంలోని వల్లంపట్ల గ్రామంలో కనకదుర్గ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దుర్గామాత మండపం వద్ద గ్రామ హెల్పింగ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ సభ్యులు మాట్లాడుతూ గ్రామంలో కనకదుర్గ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దేవి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ఈ కార్యక్రమానికి సహకరించిన గ్రామస్తులకు యూత్ సభ్యులకు కనకదుర్గ యూత్ అసోసియేషన్ సభ్యులకు హెల్పింగ్ హాండ్స్ ఫౌండేషన్ తరపున ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

## దుర్గామాత మండపంలో సామూహిక కుంకుమార్చన.....

**మద్దూర్/మేజర్ న్యూస్...**



మద్దూరు మండలంలోని గాగిల్లాపూర్ గ్రామంలో మారుతి యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దుర్గామాత వద్ద అర్చకుడు పానుగంటి తిరుపతయ్య ఆధ్వర్యంలో మహిళలు సామూహిక అర్చనలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు దుర్గామాత మండపంలో ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మద్దూరు మండల అధ్యక్షులు మేక సంతోష్ కుమార్, పిఎసిఎస్ సీఈవో బోయిని శ్రీధర్, యూత్ సభ్యులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో శ్రమదాన కార్యక్రమం....

**మద్దూరు/మేజర్ న్యూస్...**




మద్దూరు మండలంలోని లద్నూర్ గ్రామంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఎన్ఎస్ఎస్ శీతాకాల ప్రత్యేక శిబిరంలో భాగంగా ఆదివారం విద్యార్థులు శ్రమదాన కార్యక్రమాన్ని చేపట్టారు. గ్రామంలోని ఆంజనేయస్వామి దేవాలయం, శివాలయంలో పెరిగిన పిచ్చి మొక్కలను గడ్డిని ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు తొలగించి ఆలయ పరిసరాలను శుభ్రం చేశారు. ఈ సందర్భంగా గ్రామ మాజీ ఎంపీటీసీ సలేంద్రి యాదగిరి మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు సామాజిక సేవా కార్యక్రమాలలో భాగస్వాములు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ శ్రీనివాస్, అధ్యాపకులు బాలసిద్దయ్య విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.